తెలుగుసినీ పాటలీపుత్ర రారాజు

# డా॥ వేటూరి సుందరరామమూర్తి

# నవరస గీతాలు



సంకలనం

డా॥ జయంతి చక్రవర్తి
ఎం.ఎ. ఎం.ఫిల్., పిహెచ్.డి.

**Dr. Veturi Sundararama Murthy**

# *Navarasa Geethalu*

Compiled By : **Dr. Jayanti Chakravarthi**

M.A. M.Phil., Ph.D.

**VIJAYAWADA.** *Cell :* **9390 52 62 72**

Designd by : **Irfan**

D.T.P. : **Ramesh**

Printed at : **SUDHA PRINTING WORKS**

Eluru Road, VIJAYAWADA - 2

Ph : 0866 - 6626233

# శ్రీ వేటూరి సుందరరామమూర్తి

**శ్రీ** లక్ష్మి పెళ్ళికి చిరునవ్వు కట్నాలు చదివించినా, కోకిలమ్మ పెళ్ళికి కోనంత పందిరి వేయించి, చిగురాకుల తోరణాల్ని కట్టించినా

**వే** వేల గోపెమ్మల మువ్వగోపాలుడిని కీర్తించినా, వేదం అణువణువున నాదం నాపంచప్రాణాల నాట్యవినోదం అంటూ తనలోరేగిన హంసానంది రాగాల్ని వినిపించినా, ఆకు చా-

**టూ** పిందెతడిసె కోకమాటు పిల్లతడిసే అంటూ రసవర్షాన్ని కురిపించినా, ఆకాశం నీహద్దురా అవకాశం వదలద్దురా అంటూ అశావాదగీతాన్ని రచించినా, ఎడా-

**రి** లో కోయిలా తెల్లారనిరేయిలా పూదారులన్నీ గోదారికాగా అంటూ కన్నీటి పాట వినిపించినా

**సుం** దరమో సుమధురమో చందురుడంటిన చందనశీతలమో అని రసభావచిత్రాల్ని చిత్రించినా, సరిగమప-

**ద** నిస రసనస ఇది కనివిని ఎరుగని గుసగుస అంటూ సరస గుసగుసలు వినిపించినా, వందనాలు వందనాలు వలపుల హరిచందనాలు అంటూ ప్రేమ వందనాలు చేసినా, శ్రీ తుంబు-

**ర** నారద నాదామృతాన్ని స్వరరాగ రసభావతాళాన్వితంగా వర్ణించినా, రవివర్మకే అందని ఒకేఒక అందాన్ని, రవికూడా చూడని పాడని నవ్యనాదంగా మనకు వినిపించినా,

**రా** గం తానం పల్లవి నామదిలోన కదలాడి కడతేరమన్నవి అంటూ కృష్ణాతరంగాల సారంగరాగాల్ని వినిపించినా, రాలిపోయె పూవానీకు రాగాలెందుకే తోటమాలి నీ తోడులేదులే అంటూ కరుణరసాన్ని కురిపించినా

**మ** నసా తుళ్ళిపడకే అతిగా ఆశపడకే అంటూ మనస్స్వభావాన్ని చిత్రించినా, మానసవీణా మధుగీతం మనసంసారం సంగీతం అంటూ స్వరపారిజాతాల పరిమళాల్ని మనపై వెదజల్లినా, ఆ సుందర-

**మూ** ర్తికే చెల్లు, ఓంకారనాదానుసంధానమైన శంకరాభరణాన్ని, శంగరగళ నిగళంగా, శ్రీహరి పదకమలంగా వర్ణించినా, ఆమూ-

**ర్తి** కే చెల్లు. ఎవరా మూర్తి? ఆస్ఫురన్మూర్తి సద్భావనాస్ఫూర్తి రసరమ్యదీప్తి భక్తిభావనార్తి నిత్యనరసాంధ్ర సినీసాహితీవనసంచారచక్రవర్తి శ్రీవేటూరిసుందరరామమూర్తి.

# సిరిసిరిమువ్వ

సంగీతం **కె.వి.మహదేవన్** | గానం **బాలు**

ప. రా దిగిరా దివినుంచి భువికి దిగిరా
రా దిగిరా దివినుంచి భువికి దిగిరా
రామహరే శ్రీరామహరే ॥2॥
రాతిబొమ్మకు రవ్వలు పొదిగి
రామహరే శ్రీరామహరే
అని పట్టిన హారతి చూస్తూ
ఏమీపట్టనట్టు కూర్చుంటే చాలదు ॥రా దిగిరా॥

చ. అలనాటి ఆ సీత ఈనాటి దేవత
శతకోటి సీతల కలబోత ఈ దేవత
రామచంద్రుడా కదలిరా రామబాణమే వదలరా
ఈ ఘోర కలిని మాపరా ఈ క్రూరబలిని ఆపరా –

చ. నటరాజా శతసహస్ర రవితేజా
నటగాయక వైతాళిక మునిజన భోజా
దీనావన భవ్యకళాదివ్య పదాంభోజా ॥2॥
చెరిసగమై రసజగమై చెలగిన నీ చెలిప్రాణము
బలిపశువై యజ్ఞవాటి
వెలిబూడిద అయిన క్షణము
సతీ వియోగము సహించక – దు
ర్మతియౌ దక్షుని మదమడంచగ
ధమధమధమధమ డమరుక ధ్వనుల
నమక చమక యమగమక లయంకర
సకలలోక జర్జరిత భయంకర
వికట నటత్పద విస్ఫులింగముల
విలయ తాండవము సలిపిన నీవే
శిలవే అయితే పగిలిపో శివుడే అయితే రగిలిపో ॥రాదిగిరా॥

# సప్తపది

సంగీతం **కె.వి.మహదేవన్** | గానం **బాలు, జానకి**

ప. ఆ. గోవుల్లు తెల్లన... గోపయ్య నల్లన
గోధూళి ఎర్రన ఎందువలన... ॥2॥

చ. అ. తెల్లావు కడుపుల్లో కర్రావులుండవా
కర్రావు కడుపున ఎర్రావు పుట్టదా
గోపయ్య ఆడున్న గోపెమ్మ ఈడున్న
గోధూళి కుంకుమై గోపెమ్మకంటదా
ఆ పొద్దు పొడిచేనా – ఈ పొద్దు గడిచేనా
ఆ. ఎందువలన అంటే – అందువలన
అ. ఎందువలన అంటే – దైవఘటన ॥గోవుల్లు॥

చ. ఆ. పిల్లనగ్రోవికి నిలువెల్ల గాయాలు
అల్లన మోవికి తాకితే గేయాలు –
ఆ మురళి మూగైనా ఆ పెదవి మోడైనా
ఆ గుండెగొంతులో ఈ పాట నిండదా
ఈ కలిమి పూసేనా ఆ కలిమి చూసేనా
అ. ఎందువలన అంటే అందువలన
ఆ. ఎందువలన అంటే దైవఘటన ॥గోవుల్లు॥

**1981లో** విడుదలయిన సప్తపది చిత్రంలో ఒక చిన్నపిల్లగా తన గొంతుని మార్చుకుని **గోవులు తెల్లనా** అనే **ఈ వేటూరి** పాటని అత్యద్భుతంగా ఆలపించిన శ్రీమతి **యస్.జానకి** గారికి రాష్ట్ర ప్రభుత్వ **నంది పురస్కారం** లభించింది.

# యుగపురుషుడు

సంగీతం
**కె.వి.మహదేవన్**

గానం
**బాలు, సుశీల**

ప. ఆ. ఒక్కరాత్రి వచ్చిపోరా వేయి రాత్రుల వెన్నెలిస్తా
ఒక్కమాట చెప్పిపోరా ఏడు జన్మలైనా వేచివుంటా
ప. అ. ఒక్కరాత్రి వచ్చిపోవే వేయి పాన్పుల హాయినిస్తా
ఒక్కమాట ఇచ్చిపోవే ఎన్ని జన్మలైనా కలిసివుంటా

చ. అ. మెత్తమెత్తగా ఎదనే మత్తుగా హత్తుకుపోతా హాయి అంతు చూస్తా
ఆ. కన్నెమోజులే నిన్నల్లుకోనీ కౌగిలింతలే నా యిల్లు కానీ
॥ఒక్కరాత్రి॥

చ. ఆ. ఆవిరావిరవుతున్నది నా అందము
ఆవురావురంటున్నది నీ కోసము
అ. నీ సొగసే ఆవిరైతే నా వయసుకు ఊపిరి
పెదవెంగిలితో తీరును ప్రేమ అనే ఆకలి ॥ఒక్కరాత్రి॥

అ. అందుకుంటా అందిన నీలో అందని లోతుల అందాలన్నీ
ఆ. ఇచ్చుకుంటా ఇవ్వనివన్నీ పుచ్చుకుంటా ఇచ్చేవన్నీ
॥ఒక్కరాత్రి॥

**యుగపురుషుడు** చిత్రంలోని ఈ పాటలో **వేటూరి** రాసిన **శృంగారం** నాకు బాగా నచ్చింది. నా కాలేజీ రోజుల్లో **అడవిరాముడు, వేటగాడు** సినిమాల్ని చూసే రోజుల్లో పాటల సాహిత్యం మీద అంత అవగాహన ఉండేది కాదు. కానీ తరువాత ఆయన పాటల్లోని డీప్‌థాట్, ఎక్స్‌ట్రార్డినరీ డెప్త్, రొమాన్స్ నన్ను ఆకర్షించాయి. **– రాంగోపాల్‌వర్మ**

# సీతామాలక్ష్మి

సంగీతం  
**కె.వి.మహదేవన్**

గానం  
**బాలు, సుశీల**

సా. అ. అలలు కదిలినా పాటే – ఆకు మెదిలినా పాటే  
కలలు చెదిరినా పాటే – కలతచెందినా పాటే  
ప. అ. ఏ పాట నే పాడను – బ్రతుకే పాటైన పసివాడను  
అ. ఏలుకుంటేపాట – మేలుకుంటే పాట  
పాడుకుంటేపాట – మా దేవుడు  
ఆ. శ్రీమన్నభీష్ట వరదాఖిల లోకబంధో  
శ్రీ శ్రీనివాస జగదేక దయైకసింధో  
శ్రీ దేవతాగృహ భుజాంతర దివ్యమూర్తి  
శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్  
చ. అ. ఆ సుప్రభతాలు – ఆ భక్తి గీతాలు  
పాడకుంటే మేలుకోడు – మమ్మేలుకోడు  
అ. తల్లడిల్లేవేళ – తల్లిపాడే జోల  
పాలకన్నా తీపి – పాపాయికి  
ఆ. రామలాలి మేఘ శ్యామలాలి  
తామర సనయన దశరధ తనయా లాలి  
అ. ఆ రామాలాలికీ – ఆ ప్రేమగీతికి  
రాముడైనా పాప ఇల్లాలికి, ఈ లాలికి  
చ. ఆ. చేరువై హృదయాలు దూరమైతే పాట  
జంటబాసిన గువ్వ ఒంటిబ్రతుకే పాట ఎందుకో... ఎందుకో  
నామీద అలిగాడు చెలికాడు  
ఎదురుచూచిన కంట కల అయిన కాలేదు  
రాగాలు నీరాయె, తీరాలు వేరాయె  
మనసు నేరాలాయె, వయసేటి పొలాయె  
ఎందుకో నామీద అలిగాడు చెలికాడు  
కలలు చెదిరినా పాటే – కలత చెందినా పాటే ఏపాట

# ముద్దుల కొడుకు

| సంగీతం | గానం |
| --- | --- |
| **కె.వి.మహదేవన్** | **బాలు, సుశీల** |

ప. ఆ. దగాలుచేసి దిగాలుపడ్డ దసరాబుల్లోడా
సవాలుచేస్తా జవాబు చెప్పర సరదా చిన్నోడా
చిన్నోడా – దసరాబుల్లోడా
మనసునే కదిలించావు – మమతలే వెలిగించావు
మనిషిలా ప్రేమించావు – ప్రేమకై జీవించావు
ఆరాధనే మరచీ – అంతస్థులే వలచీ –
ఆస్తిపరుల ముద్దులకొడుకై
ఆదమరచి వున్నావా? ఆత్మబలం విడిచావా?
అ. లేదు–లేదు మరచిపోలేదు – **Never**
ఆ. చిన్నోడా దసరా బుల్లోడా ॥2॥

చ. ఆ. బంగారుబాబుల ఆట–బంగారుబొమ్మల వేట
అదృష్టవంతులు పాడే అల్లరి చిల్లరి వేలంపాట
నీ ఆటపాటలలో నీ అడుగుజాడలలో
అందాల జాబిలి బతుకే అమావాస్య చేసావా–సమాధి కట్టేశావా
అ. నేనా సమాధి కట్టానా – **No No** ॥చిన్నోడా॥

చ. ఆ. ఉన్నమాటకే ఉలికిపడి – లేనిమనసునే తడుముకునే
మోసగాడు ఒక మనిషేనా
అ. ఏమిటి–ఎవర్ని గురించీ నువ్వనేది
ఆ. నిప్పులాంటిదీ నీ గతం – తప్పుతాగినా ఆరదు
ఎంత దాచినా దాగదు – నిన్ను దహించక తప్పదు
అ. **Stop it** ఆ. తప్పదు అ. **Stop it** ఆ. తప్పదు
అ. **Stop it** ఆ. తప్పదు అ. **I Say Stop it**

॥చిన్నోడా॥

# దేవదాసు మళ్ళీపుట్టాడు

సంగీతం గానం

**ఎస్. రాజేశ్వరరావు** **రామకృష్ణ, సుశీల**

ప. ఆ. దోసిట సిరిసిరి మల్లెలతో - వాకిటి నిలిచిన వలపులలో
స్వాగతమన్నది నా హృదయం - సుప్రభాతమే నీ హృదయం
కడలి నది సరాగాలే
కలిసే మన అనురాగాలు
తొలిపూజ చేసిన మల్లికలే
మరుజన్మ నోచిన అల్లికలు

చ. అ. కలికి నెన్నుదుటిపై కాశ్మీర తిలకాలు
కన్యాకుమారికీ కాంతిరేఖ
ఎదను విచ్చినవేళ ఏరువాక
శిలకు చైతన్యాలు శిల్ప సౌందర్యాలు
శృంగార కవితకీ చిలిపి టీక ॥దోసిట॥

ఆ. చెలిమి శత వసంతాలై
వెలిసే మన అనుబంధాలు
ఒకనాటి కలలో మెలుకువలే
ఈనాటి కౌగిలి కలయికలు

చ. అ. నడుమన్నదే మాయపిడివాదమై నీవు
నడిచి వచ్చిన సోకు నన్ను సోక
ఉలికిపడి లేచి నీకున్న ఉలుకు చూచి
ఉలుకు ఉలుకున పొలమారు తళుకు జూచి
మూగ తీగలు రాగాలు ముద్దులాడ
పాడుకుంటాను వీణనై పడుచుపాట! ॥దోసిట॥

# ఆనందభైరవి

సంగీతం **రమేష్ నాయుడు** | గానం **బాలు, జానకి**

ప. అ. పిలిచిన మురళికి వలచిన మువ్వకి
ఎదలో ఒకటే రాగం అది ఆనందభైరవి రాగం
ఆ. మురిసిన మురళికి మెరిసిన మువ్వకి
ఎదలో ప్రేమపరాగం
మది ఆనందభైరవి రాగం

చ. ఆ. కులికే మువ్వల అలికిడి వింటే కళలే నిద్దురలేచే
ఆ. మనసే మురళీ ఆలాపనలో మధురానగరిగ తోచె
అ. యమునానదిలా పొందినది
స్వరమే వరమై సంగమమై ॥పిలిచిన॥

చ. అ. ఎవరీ గోపిక పదలయ వింటే ఎదలో అందియ మ్రోగె
ఆ. పదమే పథమై మదిలో ఉంటే ప్రణయాలాపన సాగే
అ. హృదయం లయమైపోయినదీ
లయలే ప్రియమై జీవితమై ॥పిలిచిన॥

అక్షరాన్ని అమృత కలశంగా, మూగవేదనకు మురళీగానంగా, వ్యధిత హృదయాన్ని సుధాలాపంగా మార్చి నేను వెలిగించుకున్న అక్షర దీపాలతో స్వరలక్షణ హారతులందించిన సరస్వతీ చరణచారణ చక్రవర్తి శ్రీ రమేష్‌నాయుడు. ఆయన సంగీత దర్శకుడుగానే కాక మనిషిగా, మనస్విగా ఎంతో ఉదాత్తమైన సంస్కారం కలిగినవాడు. మితభాషి, హితవాది. పాటల తోటలోని కోయిలలెన్నో ఆయన సరిగమల హాయిలో తేలిపోయి అవ్యక్త మధురాలాపాలు చేసేవి. శ్రీమతి ఆశాభోంస్లేకు రమేష్‌నాయుడు అంటే అమితమైన అభిమానం.

– డా॥ వేటూరి సుందరరామమూర్తి

# మల్లెమొగ్గలు

సంగీతం **రమేష్ నాయుడు**

గానం **బాలు, జానకి**

ప. అ. పూర్వజన్మ సంగమం – అపూర్వ ప్రేమ సంగమం ॥2॥
ఆ. కలదా ఇది కడలేనిది కడలి నది కలిపేనిధి
నీలో నాలో ఏరైపొంగు ॥పూర్వజన్మ॥

చ అ. గంగను సురగంగను శివగంగను చేసిన కాశీక్షేత్రము
నా ఒడిలో కౌగిలిలో ఉన్నది నేనున్నది నీకోసము
ఆ. బ్రతుకులాగ ముగిసిపోదు వయసులాగ వెలసిపోదు ॥2॥
అ. దేనికీ ఓడిపోదు ఆ : నీవే నేనై పొంగేప్రేమ
॥పూర్వజన్మ॥

ఆ. రాధను ఒకరాధకు ప్రియరాధను చేసిన యమునాతీరము
నామదిలో ఒంటరిగా వున్నది నేనున్నది నీకోసము
అ. గ్రహణాలకు కరిగిపోదు మరణాలకు మరిగిపోదు ॥2॥
ఆ. గాలికి ఆరిపోని అ : జ్యోతే నాలో పెరిగేప్రేమ
॥పూర్వజన్మ॥

సాహిత్యాన్ని ఆరాధించిన సంగీతవేత్త **రమేష్‌నాయుడు.** పాట రాసి ముందు పెట్టగానే ఆ పాటను తన కళ్ళతో ఛాయాగ్రహణం చేసుకొని హృదయంలోకి అనువదించుకొని అక్షర నాదాన్ని, గీతంలో భావాన్ని వ్యక్తం చేయడానికి ఆయనపడే మధురయాతన **'మౌనావస్థ'** చూస్తుంటే మనసు వినమ్రమౌతుంది. 'టైగర్ బామ్' ఆయన ఎప్పుడూ దగ్గర ఉంచుకునేవారు. ముఖాన, ముక్కుపుటాలపైన, మెడకు అది పూసుకుని ఆ సెగలోంచి సరిగమలు పుట్టించి ఆయన సినిమాపాటలకు బాణీలుకట్టడం జరిగేది. **– డా॥ వేటూరి సుందరరామమూర్తి**

# ఇంటింటి రామాయణం

సంగీతం
**రాజన్-నాగేంద్ర**

గానం
**బాలు, సుశీల**

అ. మల్లెలు పూసే వెన్నెల కాసే ఈ రేయి హాయిగా
మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా ॥మల్లెలు॥

చ. ముసిముసినవ్వులతో గుసగుసలాడినవే
నా తొలిమోజులో నీ విరజాజులే
మిసమిస వన్నెలతో మిలమిలమన్నవిలే
నీ బిగికౌగిలిలో జాబిలి రాత్రులే
కాటుకలంటుకున్న కౌగిలింత లెంతవింతలే
మనసులు పాడే మంతనమాడే ఈ పూట జంటగా
మమతలు వేయిగ పెనవేయి నన్ను తీయగా ॥మల్లెలు॥

చ. తొలకరి కోరికలే తొందరచేసినవే
ఈ విరిశయ్యకే ఆవిరి తీరగా
సొగసరి కానుకలే సొద పెడుతున్నవిలే
నీ తెరచాటులో ఆ చెర వీడగా
అందిన పొందులోనె అందలేని విందులీయవే
కలలిక పండే కలయిక నేడే కావాలి తీయగా
మమతలు వేయిగ - పెనవేయి నన్ను తీయగా ॥మల్లెలు॥

పాటల రచయితకి సంగీత పరిజ్ఞానం చాలా అవసరం. తనన లతో ఒక ట్యూన్ సంగీత దర్శకుడు ఇచ్చినప్పుడు అది ఏ తాళంలో వుందో, ఏ రాగంలో వుందో రచయితకి తెలిస్తే పాట బాగా వస్తుంది. వేటూరి గారికి సంగీత పరిజ్ఞానం బాగా వుంది. నిజం చెప్పాలంటే ఆయన చాలా శృతిశుద్ధంగా పాడగలడు.

**- డా॥ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం**

# ప్రేమఖైదీ

సంగీతం　　　　　　　　　　　　గానం
**రాజన్-నాగేంద్ర**　　　　　　　　**బాలు, సుశీల**

ప. అ. ఐలవ్ ఫర్‌యూ అన్నది ప్రేమ - ఆ. ఐడై ఫర్‌యూ అన్నది ప్రేమ
అ. నాపంచప్రాణాల పల్లవే ప్రేమ - ఆ. ఆరారుకాలాల అల్లికే ప్రేమ
అ. ప్రేమే నీ తోడు ప్రేమించి చూడు
ఆ. ఈ ప్రేమ వేదాల శ్రుతిలో లయగా కలిసి ||ఐలవ్||

చ. ఆ. చిరుజల్లే విరిజల్లైనా అందాలే హరివిల్లైనా
ఈ ప్రేమవర్ణాలతోనే
అ. కౌగిళ్ళు కవ్విస్తున్నా కసికళ్ళు కాటేస్తున్నా
ఈ ప్రేమబాణాలతోనే
ఆ. ఏ జన్మబంధాలు పిలిచిందీ ప్రేమ
అ. ఈ మౌనాలా నా గానాల కళ్యాణాల పందిట్లోన ||ఐ మిస్||

చ. అ. వేదంలా మంత్రిస్తున్నా వెన్నెల్లా మనసిస్తున్నా
ఈ ప్రేమనీరాజనాలే
ఆ. అనురాగం అందిస్తున్నా అద్వైతం సిద్ధిస్తున్నా-ఈ ప్రేమ ఆరాధనే
అ. ధర్మార్ధకామాలు దాటింది ప్రేమ
ఆ. నీలో నేను నాలో నువ్వు జీవించేటి సందిట్లో.... ||ఐలవ్||

**ఆత్రేయ, వేటూరి** ఇద్దరూ తలపండినవారే. ఒకరోజు విజయాగార్డెన్‌లో ఆత్రేయ జుట్టు నల్లగా వుండటం చూసి తెల్లబోయారు వేటూరి. ఈ నలుపు ఏమిటంటే **ఆత్రేయ** ఏదో నూనెపేరు చెప్పి ఇది నువ్వుకూడా రాసుకో అన్నారు. ఆ నూనె రాయగా **వేటూరి** జుట్టుకూడా నల్లబడింది. కొన్నాళ్ళ తరువాత ఇద్దరూ ఎదురుపడ్డారు. **ఆత్రేయ** జుట్టు తెల్లగా వుండటం చూసి ఏమిటి మీరు రాయటంలేదా అన్నారు **వేటూరి**. వెంటనే **నువ్వు రాయటం మొదలుపెట్టిన తరువాత నేను రాయటం మానేసాను** అన్నారు **ఆత్రేయ** శ్లేషార్ధంతో...

# మూడుముళ్ళు

సంగీతం
**రాజన్-నాగేంద్ర**

గానం
**బాలు, సుశీల**

ప. ఆ. నీకోసం యవ్వనమంతా దాచాను మల్లెలలో
అ. నీకోసం జీవితమంతా వేచాను సందెలలో
ఆ. మలిసంజెలు మల్లెపూలు మనువాడినవేళలలో

॥నీ కోసం॥

చ. అ. అటు చూడకు జాబిలివైపు కరుగుతుంది చుక్కలుగా
చలిచీకటి చీరలోనె సొగసంతా దాచుకో
ఆ. అటు వెళ్ళకు దిక్కులవైపు కలుస్తాయి ఒక్కటిగా
నా గుప్పెడు గుండెలోనే జగమంతా ఏలుకో
అ. నా హృదయం టూలెట్ కాదు
మనజంటకి డ్యూయట్ లేదు
ఆ. ఆమాటే వినను మాటపడను ఊరుకోను

॥నీ కోసం॥

చ. ఆ. అటు చూడకు లోకంవైపు గుచ్చుతోంది చూపులతో
తొలివెచ్చని నీడలోనే బిడియాలను పెంచుకో
అ. అటు వెళ్ళకు చీకటివైపు అంటుతుంది ఆశలతో
విరిశయ్యల వేడిలోనే పరువాలను పంచుకో
అ. నాకొద్దీ కసికాలేజి మానేస్తా నే మారేజి
ఆ. మరులన్నీ మనవి అన్న మనవి చేసుకున్నా

॥నీ కోసం॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dr+Veturi+Sundararama+Murthy+Navarasa+Geetalu**

* * *